www.eenadupratibha.net

# BOARD OF INTERMEDIATE EDUCATION

## SENIOR INTER COMMERCE

## MODEL PAPER (TELUGU VERSION)

**Time: 3 Hours** **Max.Marks: 100**

### పార్టు – I (50 మార్కులు)

**విభాగం – A**

i) ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ii) ఒక్కొక్క ప్రశ్నకు పది మార్కులు. **2 × 10 = 20**

1. సెబీ అంటే ఏమిటి? దాని విధులను, అధికారాలను వివరించండి.

2. బ్యాంకింగ్‌ను నిర్వచించి, దాని విధులను వివరించండి.

3. నిర్వహణ సూత్రాలు అంటే ఏమిటి?

**విభాగం – B**

i) ఏవైనా నాలుగు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ii) ఒక్కొక్క ప్రశ్నకు అయిదు మార్కులు. **4 × 5 = 20**

4. ప్రాథమిక మార్కెట్‌కు, ద్వితీయ మార్కెట్‌కు మధ్య తేడాలను రాయండి.

5. ఉపరితల (రోడ్డు) రవాణా ప్రయోజనాలు, పరిమితులను వివరించండి.

6. మన రాష్ట్రంలోని సాంప్రదాయిక కళలు, హస్తకళల ఉత్పాదకతను, ఆదాయాన్ని పెంపొందించడానికి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చర్యలు ఏమిటో విశదీకరించండి.

7. ఎంట్రప్రెన్యూర్ లక్షణాలు ఏమిటో సవివరంగా తెలపండి.

8. సెజ్ (SEZ) ల ప్రయోజనాలను తెలపండి.

9. నిర్దేశకత్వ సూత్రాలను వివరించండి.

**విభాగం – C**

i) ఏవైనా అయిదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ii) ఒక్కొక్క ప్రశ్నకు 2 మార్కులు. **5 × 2 = 10**

10. స్టాగ్

11. ఏటీఎమ్

12. నవకల్పన

13. బ్రిడ్జ్ రుణాలు

14. చీఫ్ జాక్స్

15. పరపతి లేఖ

16. ఇ.పి.జెడ్

17. వ్యవస్థీకరణను నిర్వచించండి.

www.eenadupratibha.net

## పార్టు – II (50 మార్కులు)

### విభాగం – D

★ కింది ప్రశ్నకు సమాధానం రాయండి. 1 × 20 = 20

18. రామ్, రహీమ్ బాగస్థులు. వారు లాభనష్టాలను వరుసగా 2 : 3 నిష్పత్తితో పంచుకుంటున్నారు.

**తేదీ: 31.3.2015న వారి ఆస్తులు, అప్పులపట్టీ కింది విధంగా ఉంది.**

| **అప్పులు** | **మొత్తం రూ.** | **ఆస్తులు** | **మొత్తం రూ.** |
|---|---|---|---|
| చెల్లింపు బిల్లులు | 25,000 | బ్యాంకు | 10,000 |
| వర్తక రుణదాతలు | 50,000 | రుణగ్రస్తులు | 40,000 |
| సాధారణ నిధి | 20,000 | సరకు | 30,000 |
| లాభనష్టాల ఖాతా | 10,000 | పెట్టుబడులు | 20,000 |
| **మూలధనం** | | ఫర్నీచర్ | 25,000 |
| రామ్- 50,000 | | భవనాలు | 60,000 |
| రహీమ్- 30,000 | 80,000 | | |
| | **1,85,000** | | **1,85,000** |

తేదీ: 01.04.2015 నాడు కింది షరతులతో వారు $\frac{1}{5}$వ వంతు వాటాను ఇచ్చి పీటర్‌ను భాగస్తుడిగా చేర్చుకున్నారు.

ఎ) పీటర్ తన మూలధనంగా రూ. 40,000, గుడ్‌విల్‌గా రూ. 20,000 నగదు తేవాలి.

బి) ఫర్నీచర్‌పై 5%, సరకుపై 10% తరుగుదలను లెక్కించండి.

సి) భవనాల విలువను 15% పెంచండి.

డి) రుణగ్రస్థులపై 5% రాని బాకీలకు ఏర్పాటు చేయండి.

అవసరమైన చిట్టా పద్దులు రాసి, ఖాతాలను తయారుచేసి, కొత్త ఆస్తి, అప్పులపట్టీని చూపండి.

### విభాగం – E

**కిందివాటిలో ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానం రాయండి.** 1 × 10 = 10

19. చెన్నైలోని గోపాల్ ముంబయిలోని కృష్ణకు రూ. 10,000 ఖరీదు ఉన్న సరకును కన్‌సైన్‌మెంట్‌పై పంపాడు. గోపాల్ రవాణాకు రూ. 500, బీమాకు రూ. 15,000 చెల్లించాడు. కృష్ణ అమ్మకానికి రూ. 900 చెల్లించాడు. కృష్ణ మొత్తం సరకును రూ. 20,000 కు అమ్మాడు. అమ్మకాలపై 5% కమిషన్ చెల్లించే ఏర్పాటు ఉంది.

పై వ్యవహారాలకు ఇద్దరి పుస్తకాల్లో ఆవర్జిత ఖాతాలను చూపండి.

**20.** 31.03.2015 నాటితో అంతమయ్యే సంవత్సరానికి వరంగల్ యూత్ క్లబ్‌వారి వసూళ్లు – చెల్లింపుల ఖాతా నుంచి ఆదాయ – వ్యయాల ఖాతాను తయారు చేయండి.

**31.03.2015 నాటితో అంతమయ్యే సంవత్సరానికి వసూళ్లు – చెల్లింపుల ఖాతా**

డెబిట్ క్రెడిట్

| **వసూళ్లు** | **మొత్తం రూ.** | **చెల్లింపులు** | **మొత్తం రూ.** |
|---|---|---|---|
| To, తెచ్చిన నిల్వ | 3,800 | By, జీతాలు | 20,000 |
| To, చందాలు | 90,000 | By, ఫర్నీచర్ కొనుగోలు | 1,55,000 |
| To, మినరల్ వాటర్ కోసం వసూలు చేసిన విరాళాలు | 80,000 | By, ముద్రణ, స్టేషనరీ | 22,000 |
| To, పాత ఫర్నీచర్ అమ్మకం | 42,000 | By, సాధారణ ఖర్చులు | 4,000 |
| To, పెట్టుబడులపై వడ్డీ | 10,200 | By, తేల్చిన నిల్వ | 5,000 |
| | **2,26,000** | | **2,26,000** |

అదనపు సమాచారం:

**1.** 31.03.2015 నాటికి రావాల్సిన చందాలు రూ. 1,500

**2.** 31.03.2015 నాటికి ముందుగా వచ్చిన చందాలు రూ. 500

**3.** అమ్మిన పాత ఫర్నీచర్ విలువ రూ. 45,000

**విభాగం – F**

**i)** ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

**ii)** ఒక్కొక్క ప్రశ్నకు అయిదు మార్కులు. **2 × 5 = 10**

**21.** వసూళ్లు – చెల్లింపుల ఖాతాకు, ఆదాయ – వ్యయాల ఖాతాలకు ఉన్న భేదాలను వివరించండి.

**22.** గణేష్ 2011, సెప్టెంబరు 30న రూ. 17,000 కు ఒక యంత్రాన్ని కొని, దాని స్థాపనకు రూ. 3,000 ఖర్చు చేశాడు. స్థిర వాయిదాల పద్ధతిపై 20% చొప్పున తరుగుదలను ఏర్పాటుచేస్తూ 2014, మార్చి 31 వరకు యంత్రం ఖాతాను తయారు చేయండి.

**23.** మురళి, మనోహర్‌లు సమాన భాగస్తులు. వారు తమ పుస్తకాలను ఒంటి పద్దు విధానంలో నిర్వహిస్తున్నారు. 2014, ఏప్రిల్ 1న వారి మూలధనాలు వరుసగా రూ. 50,000, రూ. 80,000. ఆ సంవత్సరంలో వారి సొంత వాడకాలు వరుసగా రూ. 15,000, 16,000. 2015, మార్చి 31న వారి ఆర్థిక పరిస్థితి కింది విధంగా ఉంది.

సరకు రూ. 89,000, వివిధ రుణగ్రస్తులు రూ. 45,000, వివిధ రుణదాతలు రూ. 25,000, ఫర్నీచర్ రూ. 50,000, నగదు 28,000. లాభాన్ని లెక్కించి, దాన్ని వారిద్దరి మధ్య పంపిణీ చూపండి.

**24.** కంప్యూటరైజ్‌డ్ అకౌంటింగ్ వల్ల అయిదు ప్రయోజనాలను వివరించండి.

**విభాగం – G**

**i)** ఏవైనా అయిదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

**ii)** ఒక్కొక్క ప్రశ్నకు రెండు మార్కులు. **5 × 2 = 10**

**25.** తరుగుదలను నిర్వచించండి.

**26.** డెల్‌క్రెడరీ కమిషన్ అంటే ఏమిటి?

**27.** వారసత్వాలు

**28.** వ్యాప్తి (Scalability) లక్షణమేంటి?

**29.** తేదీ 31.03.2006 న ముగింపు మూలధనాన్ని కనుక్కోండి. 1 ఏప్రిల్ 2015న ప్రారంభ మూలధనం రూ. 30,000. ఆ సంవత్సరంలో వచ్చిన నష్టం రూ. 4,000

**30.** లబ్ధి నిష్పత్తి అంటే ఏమిటి?

**31.** స్ప్రెడ్‌షీట్

**32.** ఎ, బి 3 : 4 నిష్పత్తితో లాభనష్టాలను పంచుకునే భాగస్తులు. వారు సి ని $\frac{1}{5}$వ వంతు వాటా ఇస్తూ నూతన భాగస్తుడిగా చేర్చుకుంటున్నారు. ఎ, బి, సిల నూతన నిష్పత్తిని లెక్కించండి.

www.eenadupratibha.net
www.eenadupratibha.net